# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 15 జూన్ 2024 పేజీలు 8


# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అడ్డుకోరా?

- కార్పొరేట్ స్కూల్స్‌లో జోరుగా పుస్తకాల విక్రయం
- నిబంధనలకు విరుద్ధంగా స్టాల్స్ ఏర్పాటు
- మా స్కూల్ బ్యాగ్‌లు, దుస్తులే వాడాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి
- పట్టించుకోని అధికారులు





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు తల్లిదండ్రులకు పెనుభారంగా మారుతున్నాయి. దీనికి తోడు యూనిఫాం, షూస్, బెల్టులు, పుస్తకాల ఫీజుల పేరిట ప్రైవేటు స్కూళ్లు నిలువు దోపిడీ చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మధ్య మధ్య లో ఈవెంట్లు, వేడుకల కోసం చిన్నారులకు ప్రత్యేక దుస్తులకు, క్యాస్టూమ్స్కు మరికొంత మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుందని, అధికారులు ఈ దోపిడీని అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, బ్యాగ్‌లు, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ల పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో విద్యనే వ్యాపారంగా, నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముక్కు పిండి వసూలు చేస్తున్న ఫీజులు...వసతులు నిల్ ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## విద్యార్థులచేత అక్షరాభ్యాసం చేయించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు వారి సొంతమవుతుందని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ కుమార్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆమె శుక్రవారం నోటు పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో పైకి రావాలని సూచించారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇ.నర్సింగ్‌రావు, శ్యామ్‌రావు, వేణుగోపాల్, విజయ్ ముదిరాజ్, అర్జున్, మహబూబ్, జనార్ధన్, వాణి, సుజాత, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ...



# ఆరోగ్యవంతమైన సమాజంకోసం పిల్లలందరికి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆరోగ్యవంతమైన సమాజంకోసం తల్లిదండ్రులు తమ పిల్లలకు,విద్యార్థులకు ఈనెల 20వ తేదిన నులి పురుగుల నివారణ మాత్ర ఆల్బెండోజోల్‌ను వేయించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 20వ తేదిన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నులి పురుగులవల్ల ఏదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్ జిల్లాలో 1నుంచి 19 సవవత్సరాల వయస్సుగల చిన్నారులు, విద్యార్థులు 11,17,118 మంది ఉన్నారని,ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలు,ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ హాస్టల్‌లలో, గురుకులాలు, అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలందరికి ఆల్బెండోజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈనెల 20వ తేదిన మాత్రలు వేసుకోలేనివారికి ఈనెల 27వ తేదిన కచ్చితంగా మాత్రలు వేయించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయ ంతో బాధ్యతగా ఆల్బెండోజోల్ మాత్రలు పిల్లలందరికి వేయించాలని, మాత్రల పంపిణీపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, కార్యక్రమాన్ని

మిగతా 2లో

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అడ్డుకోరా?

**మొదటి పేజీ తరువాయి :**కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయ్‌లెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

**దుకాణాలుగా మారిన స్కూల్స్...** పాఠశాలల పుణఃప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు దుకాణాలుగా మారాయనే ఆరోపణలున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ల పరిధిలోని ప్రైవేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యాయులు స్కూల్ పేరుతో ముద్ర వేయించిన బ్యాగ్, టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థికభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ, మనసిక వేదనకు గురవుతున్నారు. అటు పిల్లలకు ఏమీ చెప్పలేక, టీచర్లతో మాట్లాడలేక అప్పుల పాలవుతున్నారు.

**అధిక ఫీజులపై నియంత్రణ ఏది?..** కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిన్నాయని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రైవేట్ పాఠశాలల వ్యాపారాలు, ఫీజుల వసూళ్ల నివారణపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేట్ స్కూల్స్ చేస్తున్న వ్యాపారంపై అధికారులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## భారతదేశంలో వృద్ధులు గౌరవనీయమైన జీవనం కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు... హెల్త్ ఏజ్ ఇండియా

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో వృాఎద్దులు వృాఎద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కోసం ఇతరులపై ఆధార పడాల్సిన దుస్థితిలో ఉన్నారని హెల్పేజ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ వృాఎద్ధ దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా తన జాతీయ 2024 నివేదికను విడుదల చేస్తూ అందులో భారత దేశంలో నీ వృాఎద్దులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితుల్ని గురించి సమగ్రంగా విశ్లేషించింది. వృాఎద్ధాప్య సమస్యలపై ప్రైవేటు రంగ నివుణులు, అంతర్జాతీయ నివుణులు , ప్రభుత్వ రంగ నివుణులతో ప్రత్యేక చర్చలను నిర్వహించింది. ఇందులో ప్రత్యేకంగా పలు అంశాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు దాని ప్రకారం ఈ అధ్యయము 10 రాష్ట్రాలలోని 20 టియర్ మరియు టియర్ నగరాల్లో నిర్వహించబడింది. 5169 మంది వృాఎద్దులు మరియు 1333 మంది సంరక్షకుల ప్రాథమిక కుటుంబ సభ్యులను సర్వే చేశారు. ఈ నివేదిక భారతదేశంలోని వృాఎద్దులలో సిద్ధత మరియు తగినత లోపం ఉన్నదని, గౌరవనీయమైన జీవితాన్ని గడపడానికి వచ్చిన్న వర్గాల్లో ప్రాథమిక సేవలను పొందడం మరియు అవగాహనను అందించడం లోపించిందని తెలువుతుంది. 80 పైన ఒంటరిగా జీవించే వారు మరియు పెద్ద మహిళలు) అధిక అభద్రతను ఎదుర్కొంటున్నారని మరియు దన అవసరం చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరి సమస్యలను దృాఎష్టిలో ఉంచుకొని ముఖ్యమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, సామాజిక న్యాయం మరియు సాదికారత మంత్రిత్వ శాఖ అమలులోకి వచ్చిన ఒక ముఖ్యమైన చారిత్రాత్మక ఉపకార కార్యక్రమం అని హెల్పేజ్ ఇండియా సిఇఒ దోహిత్ ప్రసాద్ అన్నారు. ఆర్థిక అసమర్థత వృాఎద్దులలో ఉంది, ఒక ఏడాదిలో సగటు వృర్థులు, మహిళలలో ఎక్కువగా (38%) వురుషుల కంటే ఎక్కువగా (27సి) ఆదాయం లేకపోవడం గమనించినట్లు మరియు 37% వృాఎద్దులు లేదా వారి జీవిత భాగస్వాములు, వార్షిక ఆదాయం రూ 50,000 కంటే తక్కువగా ఉన్నారనీ పేర్కొన్నారు. కేవలం 20% వృాఎద్దులు సామాజిక భద్రత పథకాల ప్రాప్తి కలిగినవారు ఉన్నారు అంటే పాత వయసు పెన్షన్ / కాంట్రిబ్యూటరీ పెన్షన్ / ప్రొవిడెంట్ ఫండ్ ఆర్థిక సహాయం కలిగినవారు వున్నారని తెలిపారు. అక్షరాస్యత స్థాయిలు పరిస్థితిని బట్టి చూస్తే సుమారు 40% వృాఎద్దులు అక్షరాస్యులు, ఆదాయ వనరులు లేకుండా ఉన్నారనీ పేర్కొన్నారు. 54% రెండు లేదా ఎక్కువ నాన్- కమ్యూనికబుల్ డిసీజెస్ తో బాధపడుతున్నారనీ వాపోయారు. అధిక శాతం వృాఎద్దులు (79%) గత సంవత్సరం ప్రభుత్వ ఆసుపత్రులు/ క్లినిక్లు దీపాచీసిలను సందర్శించారు. దాదావు సగం (47%) 50 సంవత్సరాల పైబడిన వృాఎద్దులు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సదుపాయాలను పొందుతున్నారని తెలిపారు. ఇలాంటి అనేక సమస్యలను దృాఎష్టిలో పెట్టడం నేటి సమాజం లో చాలా అవసరం, అని హెల్ప్ జ్ ఇండియా మిషన్ హెడ్ ఎజేకేర్ డా. ఇమ్మియాజ్ అహ్మద్ అన్నారు.

## ఘనంగా శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

అల్లావూర్, మేజర్ న్యూస్,: కూకటపల్లి నియోజకవర్గం, అల్లవూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ లోని శ్రీ భూనిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వుష్కర బ్రహ్మోత్సవంలో భాగంగా రెండవ రోజు శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యొక్క కళ్యాణ మహోత్సవం, వుష్కరోత్సవాల్లో కళ్యాణ పూర్వాంగము స్వామివారికి అమ్మవారికి విశేషంగా మంగళ స్నానాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు వులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ అంజమ్మ దంపతులు అలాగే ఆలయ కమిటీ సభ్యులు సిరికి శ్రీనివాస్ గుత్తికొండ రామకృాఎష్ణ బొంత హరికృాఎష్ణ కలవల ఏడుకొండలు కుక్కిరాల ప్రకాష్ రావు, సనపల ప్రసాద్ రామారావు, సైదయ్య శ్రీలక్ష్మి నాగమణి వెంకన్న, ముమ్మారెడ్డి భరత్ కుమార్ రెడ్డి, తుంగం రామారావు, వరలక్ష్మి , టీ లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు. అలాగే రేవు ఉదయం 9 గంటలకు జరగబోయే స్వామివారి కళ్యాణోత్సవం తదనంతరం అన్నదాన వితరణ సాయంత్రం 7:00గంటలకు వురవీధుల్లో స్వామివారి ఊరేగింవు కలదు. కావున



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వులిగోల శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు తెలిపారు.

## నేటి నుండి జలమండలిలో డయల్ యువర్ ఎండి కార్యక్రమం ప్రారంభం

- శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు నిర్వహణ
- సమస్యల ఫిర్యాదులకు డయల్ చేయాల్సిన నెంబర్లు 040-23442881/2/3
- ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహణ

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి వినియోగదారుల నుంచి నేరుగా సమస్యలు తెలసుకునేందుకు చేపట్టిన డయల్ యువర్ ఎండీ కార్యక్రమం వునః ప్రారంభం కానుంది. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి.. ఈరోజు నుంచి ఈ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించనున్నారు. నేటి సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు.. గంటన్నర పాటు ఈ కార్యక్రమం జరగనుంది. కొవిడ్ తో బ్రేక్ కరోనా కంటే ముందు.. ప్రతి నెలా మూడో శనివారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగేది. కాని కొవిడ్ తర్వాత కొన్ని కారణాల రీత్యా నిలిచిపోయింది. తాజాగా ఈ ప్రోగ్రామ్ ను మళ్లీ వునఃప్రారంభించాలని ఎండీ సుదర్శన్ రెడ్డి నిర్ణయించారు. అయితే గతంలోలాగా ప్రతి నెలా మూడో శనివారం కాకుండా.. 15 రోజులకోసారి ఈ కార్యక్రమానికి నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే కాకుండా.. వినియోగదారులు నేరుగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ను కలిసే మీట్ యువర్ ఎండీ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రజావాణి సైతం..స్థానిక ఓ అండ్ ఎం డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రామాన్ని సైతం వునఃప్రారంభం చేస్తున్నట్లు ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, బిల్లింగ్, రెవెన్యూ, ఇతర సమస్యల ఫిర్యాదులు చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

**ఫోన్ చేయాల్సిన నంబర్లు..** సమస్యల్ని ఎండీ దృాఎష్టికి తీసుకురావడానికి.. 040- 23442881 లేదా 23442882 లేదా 23442883 నంబర్లకు ఫోన్ చేసి.. తమ క్యాన్ నంబరుతో పాటు ఇంటి నంబరు చెప్పడం ద్వారా సమస్యల్ని నివేదించవచ్చు. కాబట్టి, వినియోగ దా రులు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాల్సిం దిగా జలమ ండలి విజ్ఞప్తి చేస్తోంది.



అసలేంటీ కార్యక్రమాలు? చాలా కాలంగా అపరి ష్కృాఎతంగా ఉన్న రెవెన్యూ, బిల్లింగ్, మీటరింగ్, ఇతర సమస్యల్ని పరిష్కరించ డానికి ఈ కార్యక్ర మాన్ని ప్రవేశ పెట్టారు. జలమం డలిలోని పలు సెక్షన్లు, డివిజన్, సర్కిల్ కార్యాల యాల్లో అపరిష్కృాఎతంగా ఉన్న సమస్యలు, ఫిర్యాదులను .. వినియో గదారులు నేరుగా ఎండీకి ఫోన్ చేసి వివరించవచ్చు. డయల్ యువర్ ఎండీ ప్రోగ్రామ్ లో సంబంధిత డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు పాల్గొంటారు కాబట్టి.. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి.

### ఆరోగ్యవంతమైన సమాజంకోసం పిల్లలందరికి

## ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలి

**మొదటి పేజీ తరువాయి :**విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. వెంకటి, జిహెచ్ఎంసి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. పద్మజ,డా. శ్రీకాంత్ డి, ఈ.ఓ. ఆర్. రోహిణి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్ జి. ఆశన్న, జిల్లా ఏస్సీ వెల్ఫేర్ అధికారి యాదయ్య,డి.డబ్ల్యు.ఓ. ఇలియాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ నడిగడ్డ తాండ బాలిక అదృశ్యం కేసు విషాదాంతం మృత దేహం లభ్యం



మియావూర్,మేజర్ న్యూస్ : మియావూర్ నడిగడ్డ తాండలో బాలిక మిస్సింగ్ కేసు విషాదాంతమైంది. ఈ ఘటన మియావూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ దుర్గా రామ లింగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ జిల్లా మర్రి పెడా మండల్ లక్ష్మ తండాకు చెందిన బాణోత్ నరేష్ శారద దంపతులకు ఒక కుమారుడు , కూతురు వసంత(13) ఉన్నారు. గత 20 రోజుల కిందట స్వగ్రామం నుండి నగరానికి వచ్చి మియావూర్ నడి గడ్డ తండాలో ఉంటూ జిప్టాలో పనిచేస్తున్నాడు. వసంత 7 వతరగతి చదువుతుంది. ఈ క్రమంలో ఈ నెల 7 వతేదిన ఉదయం సమయంలో తండ్రి నరేష్ ,శారద చదువుకోమని చెప్పి మందలించి పనులకు వెళ్లారు. రాత్ర 9 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో కనిపించక పోవడంతో తల్లిదండ్రులు చుట్టూ పక్కల ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో మియావూర్ పోలీస్ స్టేషన్ లో తండ్రి నరేష్ పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గురువారం రాత్ర సమయంలో నదిగడ్డ సమీపంలో చెట్ల పొదల్లో దుర్వాసన వస్తుందని అక్కడ స్థానికులు మియావూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృాఎత దేహం పూర్తిగా కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. మృాఎత దేహం పై ఉన్న దుస్తులను గమనించి బాలిక వసంత గా గుర్తించి తల్లి దండ్రులకు సమాచారం అందించారు. వసంత అనుమానాస్పద స్థితిలో కుళ్లి పోయిన స్థితిలో మృాఎత దేహం లభించడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. తల్లిదండ్రుల ఇచ్చిన పిర్యాదు మేరకు మియావూర్ పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృాఎతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



ఆల్వాల్, మచ్చబోల్లారం, తుర్కపల్లి బొల్లారం వద్ద అవసరమైన ఆర్. యు బి మంజూకాగా అట్టి పనులను మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజా శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి , అధికారులు ఎమ్. ఆర్. ఓ., స్థానిక నాయకులతో కలసి పనులను పరిశీలించారు.

### ఉస్మానియా ఆసుపత్రిలో ఘనంగా జరిగిన ప్రపంచ రక్తదాన దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం ప్రాంగణం,ఆసుపత్రి ప్రధాన గేట్‌వద్ద రక్తదాన శిబిరం కార్యక్రమాలు జరిగాయి. ఈ శిబిరంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్, అదనపు సూపరింటెండెంట్ డా. బి. త్రివేణి, సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డిప్యూటీ సి.ఎస్. ఆర్.ఎం.ఓ,ఆర్.ఎం.ఓ.లు,నర్సింగ్ స్టాఫ్, నర్సింగ్ విద్యార్థులు, డాక్టర్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని రక్తదానం గురించి నినాదాలు చేస్తూ,రక్తదాన గొప్పతనం గురించి అందరికి తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధంగా రక్తదానం చేసిన దాతలను క్యాంపు నిర్వాహకు ఘనంగా సత్కరించారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ డా. రాజేష్, మహాత్మాగాంధీ లా కాలేజీ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్,మహావీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ కార్యదర్శి ఎస్. సురేందర్‌రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ వీరేందద్ర పాటిల్‌లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా వారిని అభినందించి, ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ ట్రాన్స్‌ఫ్యుషన్ మెడిసిన్ సీనియర్ రెసిడెంట్ డా. సాయి సుధాతోపాటు పలువురు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో జరిగిన కరాటే పోటీల్లో భారత్ పథకాలను అందించిన షైక్ ఖలీల్

## భారత్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన ఖలీల్‌కు ప్రముఖుల ప్రశంశలు











ఆల్వాల్, మేజర్ న్యూస్ :పోటిల్లో నేడు దేశం లో పెరుగుతున్న, నేరాలు ఘోరాలు నిత్యకృత్యాలుగా మారుతున్నాయి. పట్టపగలే బహిరంగంగా దారుణ హత్యలు,వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళల పై మానభంగాలు, మర్డర్లు ప్రసారం మాధ్యమాల్లో రోజూ చూస్తూనే ఉన్నాము. వీటిని నియన్త్రించాలంటే పోలీస్ వ్యవస్థ ఒక్కదానితోనే సాధ్యం కాకపోవచ్చు. ప్రతి ఒక్కరు స్వీ య రక్షణకు అవసరమగు కట్టేసాము, మార్షల్ ఆర్ట్స్ లో నైన్యం పెంపొందించుకుంటే కొంతలో కొంతవరకైనా దాడులనుండి ఆత్మ రక్షణ చేసుకువచ్చున్నది వాస్తవం అన్నది మనం గ్రహించాలి. బాల్యం నుండే పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ కరాటే వంటి విద్యలను నేర్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. ముఖ్యంగా ఆడపిల్లలకు ప్రతి తల్లి తండ్రి వారికి ఆత్మ రక్షణకు చదువుతో పాటు ఇలాంటి విద్యలో కుడా శిక్షణ ఇప్పించాలి. ప్రభుత్వాలుకూడా ఈ విషయం లో శ్రద్ధ చూపి ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల్లో మార్షల్ ఆర్ట్స్ విధిగా నేర్పించేందుకు శిక్షకులను ఏర్పాటు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలి.ఆ మేరకు పై అధికారుల నిరంతర పర్యవేక్షణ పాఠశాలలపై ఉండేలా చూడాలి. అయితే మన పాఠశాలల్లో చాలా తక్కువ సంఖ్యలో ఈ శిక్షణ ఇస్తున్నాయి.

ప్రతి మనిషికి వ్యాయామా విద్యలు, క్రీడలు, శారీరక దారుడ్యం తో పాటు ఆరోగ్యము కూడా పెంపొందుతుందన్న విషయం మరిచిపోవద్దు.

మార్షల్ ఆర్ట్స్ లో ప్రావిన్యం సాధించాలంటే కఠోర పరి శ్రమ అవసరం. ఈ. విద్యలో మన భారత దేశం పేరును అంతర్జాతుయా స్థాయిలో నిలిపిన ఆల్వాల్, మచ్చబోల్లారం, మల్కాజ్గిరి జిల్లాకు చెందిన షైక్ ఖలీల్ అభినందనీయుడు.

ఇటీవల మలేషియా లో జరిగిన 2024,20 వ ఇంటర్నేషనల్ ఫైనల్ మ్యాచ్ లో బంగారు, వెండి పథకాలను సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ పేరును నిలిసారు. ఆల్వాల్ మచ్చబోల్లారానికి చెందిన షైక్ దస్త గిరి కుమారుడు షైక్ ఖలీల్ శిక్షకులు నాగరాజు శిక్షణలో మంచి ప్రావిణ్యం సాధించారు.అంతర్జాతీయ స్థాయి లో మలేషియా లో నిర్వహించిన పోటిల్లో 20 దేశాలు పాల్గొనగా అందులో 12 దేశాలు సెమీ ఫైనల్ కు రాగా కేవలం 4దేశాలు ఫైనల్ కు రావడం జరిగిందని, ఫైనల్లో సింగపూర్, నేపాల్, కొరియా, భారత్ తలపడగా మొదటి బహుమతి బంగారు పథకం, స్ప్రింగు లో రెండవ స్థానం ల్ నిలిచి వెండి పథకాన్ని సాధించి భారత్ దేశం ఖ్యాతిని దిగంతాలకు చాటిన ఖలీల్ భారత్ జాతి యావత్తు గర్వించదగ్గ విషయం. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆయనను ఘనంగా సత్కరించారు.

# జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తామనడం సమంజసం కాదు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తామనడం సమంజసం కాదని, ఈ విధానాన్ని బిజెపి పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి లు తెలిపారు. శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తే రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. 21 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో విలీనం చేయడం తగదని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రాబల్యం కొనసాగడానికి ఈ విస్తరణకు పూనుకున్నట్లుగా ఉందని వారు ఆరోపించారు. ఈ విధానంతో హైదరాబాద్ చుట్టూ ఉన్న మల్కాజిగిరి, మేడ్చల్ జిల్లాలలో అభివృద్ధి కుంటుపడుతుందని వారు వాపోయారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉందని వెల్లడించారు. గతంలో కూడా జిహెచ్ఎంసి నీ ఏర్పాటు చేస్తున్నప్పుడు బిజెపి వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లీస్ ను కాపాడేందుకు ఈ పనికి పూనుకున్నట్లుగా అర్ధ మవు తుందని అన్నారు. ఈ అనవసర ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మాను కోవాలని హెచ్చరించారు. గతంలో జిహెచ్ఎంసిని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాదును అభివృద్ధి చేసినట్లుగా గొప్పలు చెబుతున్న విషయం అందరికీ తెలుసునని చెప్పారు. ఈ విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ధ్వజమెత్తారు. ఈ విస్తరణ విధానాన్ని మానుకొని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. లీగల్గా సైతం ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు విగ్నేశ్వర్, యువ మోర్చా నాయకులు పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహదపడాలి

- ప్రతిభ ప్రదర్శనకు ఇదొక వేదిక - పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి

- జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి 400 మంది పిల్లలు హాజరు







హైదరాబాద్, మేజర్ న్యూస్ : పిల్లలలో స్ఫూర్తికి మీ విజయాలు దోహ దప డాలని పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. శారీరకంగా వికలాంగులైన పిల్లల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, జవహర్ నవో దయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చి బౌలి లోని జేఎన్‌వీ రంగారెడ్డి క్యాంపస్‌లో నిర్వహిస్తున్న అతిపెద్ద పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా స్పోర్ట్స్ గురించి పెద్దగా అవగాహన లేదన్నారు. మీలో ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. మీకు కావలసిందల్లా ఒక వేదిక అన్నారు. ఆ వేదిక ఇదన్నారు. ఈ శిబిరాన్ని మీలో ఉన్న ప్రతిభకు సాన పెట్టడానికి ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్‌లలో పాల్గొనడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మధ్య అనుబంధం పారా-స్పోర్ట్స్ రంగంలో ఎనలేనిదన్నారు. దీనిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలకు అవకాశాలను అందిస్తుందన్నారు. మీ విజయ గాథలను చూడటం, తెలుసుకోవడం వల్ల ఎంతో మంది పిల్లలు స్ఫూర్తిని పొందాలన్నారు.

ఈ సందర్భంగా సినీ నటి రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు. ఆ సంకల్పంతోనే ఆదిత్యా మెహతా ఫౌండేషన్ స్థాపించారన్నారు. ఇది పారా-స్పోర్ట్స్, పారా-అథ్లెట్లను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. బాలికలు సాధించిన విజయాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నానన్నారు. ఇటీవల పోటీలలో అద్భుతమైన విజయం కృషికి నిదర్శనమన్నారు. ఈ యువ క్రీడాకారులు అడ్డంకులను అధిగమించి.. పారా-స్పోర్ట్స్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడం గర్వంగా ఉందన్నారు. ఫౌండేషన్ అనేకమంది జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. ఏడు వేల మందికి పైగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, పెద్దలకు పారా-స్పోర్ట్స్‌లో స్క్రీనింగ్, కౌన్సెలింగ్, శిక్షణ ఇచ్చామన్నారు. ఇది అంత సులభం కాదన్నారు. మాకు మరింత మద్దతు అవసరమన్నారు. ఏఎంఎఫ్ అథ్లెట్లలో జ్యోతి, అర్షద్ రికార్డులను బద్దలు కొట్టారని, పారిస్‌లో జరిగే పారా-ఒలింపిక్స్‌కు ఎంపికైన మొదటి భారతీయులు వీరేనని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, ఫౌండర్ ఆదిత్య మెహతా మాట్లాడుతూ పారాలింపిక్స్‌లో మన దేశానికి 100కి పైగా పతకాలు సాధించడమే లక్ష్యమన్నారు. ఈ శిబిరం ద్వారా యూత్ ఏషియన్ గేమ్స్ 2025, పారాలింపిక్స్ 2028 లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సామర్థ్యాలను గుర్తించడం, పెంపొందించడం ఈ ప్రోగ్రామ్ ధ్యేయమన్నారు. వ్యక్తిగత వైకల్యం స్థాయిలు, బలాల ఆధారంగా నిర్దిష్ట పారాస్పోర్ట్‌లుగా వర్గీకరిస్తుందని తెలిపారు. 22 పారాస్పోర్ట్‌ల కోసం కౌన్సెలింగ్ చేయబడతారన్నారు. నిర్మాణాత్మక శిక్షణా సెషన్‌లు, ప్రతిభను వెలికి తీయడం, పారాస్పోర్ట్స్‌లో రాణించేలా పిల్లలను ప్రేరేపించనున్నామని తెలిపారు.

# ఈనెల 16న నారాయణ సేవా సంస్థాన్ వారి ఉచిత కృత్రిమ అవయవాల ఫిట్‌మెంట్ క్యాంప్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఈనెల 16న ఉచిత లింబ్ మరియు కాలిఫర్స్ ఫిట్మెంట్ క్యాంపు నిర్వహిస్తున్నామని సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబాసియా వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవన్లో సంస్థాన్ సభ్యులు అల్కా చౌదరి, ఉత్తమ్ జైన్, జస్మత్ భాయ్ పటేల్ తో కలిసి ఆయన మాట్లాడారు... గడిచిన ఫిబ్రవరి 4న కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్ లో లింబ్ మెజర్మెంట్ క్యాంపు నిర్వహించగా 1500 మంది హాజరయ్యారని తెలిపారు. వీరిలో 800 మందికి ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్లను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ క్యాంపు కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు . దాదాపు రూ. 30 వేల విలువచేసే ఒక్కో అవయవాన్ని తాము ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 15 ఇతర స్వచ్ఛంద సంస్థలు సైతం తమతో కలిసి పాల్గొంటున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర గవర్నర్, రవాణా మంత్రి ,ఎంపి, ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్లుగా తెలిపారు. కనుక ఈ ఉచిత కృత్రిమ అవయవాల క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. క్యాంపుకు సంబంధించిన వాల్ పోస్టర్ను ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

# మానవ సేవకు ప్రతి రూపం రక్తదానం

- రక్తదానం చేద్దాం - ప్రాణదాతలుగా నిలుద్దాం
- ఒకరి దానం - మరొకరి ప్రాణం
- మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃర క్తదానం చేయటం ద్వారా నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని జీవితాన్ని దానం చేసినట్లే. మనమిచ్చే రక్తం మరొకరికి జీవితాన్ని అందిస్తుంది. ప్రాణాలు పోస్తుంది నిండు జీవితాన్ని కాపాడుతుందని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య అన్నారు. సమాజ హితం కోరుతు మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శంకరయ్య సొసైటీ ద్వారా అనేక మార్లు రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆపదలో ఉన్న వారికి తన వంతు సహకారాలు అందిస్తున్నారు. తాజాగా ఇటీవల గత నెల రోజుల క్రితం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు వచ్చాయని వాటిని త్వరలోనే రక్తదాతలకు అందిస్తానని తెలిపారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకరయ్య సూర్యతో మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా 2004లో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించిందని, అయితే జూన్ 14న రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించేందుకు కారణం ఉందని, రక్త దాతలను కనిపెట్టిన కార్ల్ లాండ్‌స్టీనర్ 1868లో ఇదే రోజున జన్మించారని, ఏబిఓ రక్తగ్రూపుల వ్యవస్థను ఆయన కనిపెట్టినందుకుగాను ఆయన సేవలకు గుర్తింపుగా నోబెల్ బహుమతి అందుకున్నారని గుర్తు చేశారు. భారత దేశంలో రక్తం అందక రోజుకు 12 వేల మంది మరణిస్తున్నారని దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని తద్వారా ఇతరుల ప్రాణాలు కాపాడి సమాజం లో గొప్ప వ్యక్తులుగా గుర్తింప బడాల్సిన అవసరం ఉందని శంకరయ్య ఆకాంక్షించారు. రక్తదానం చేస్తే నీరసం అవుతామనే భయంతో కొంతమంది ముందుకు రావడం లేదని అలాంటి అపోహలు నమ్మవద్దన్నారు. నిజానికి రక్తదానం శరీర వ్యవస్థకు కొత్తబలాన్ని ఇస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయని వివరించారు. ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరు



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య విజ్ఞప్తి చేశారు.

# విజయపల్లవి బోయి జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విజయ పల్లవి బోయి జయంతి ని భీమన్న సాహితీ నిధి అధ్యక్షులు హైమవతి భీమన్న విజయేందర ఆధ్వర్యంలోత్యాగరాయ గానసభలో జరిగింది.లలిత సంగీత విద్వాంసులు పీవీసాయి బాబా కు విజయ పల్లవికి బోయి సంగీత పురస్కారాన్ని ప్రధానం చేశారు.గతం లో ఈ పురస్కారాన్ని చిత్త రంజన్ ఆనంద మోహన్ అందుకున్నారు.సముద్రాల వేణుగోపాలా చారి డాక్టర్.గురజాడ శోభా పేరిందెవి డాక్టర్ వెలుదండ నిత్యానంద రావు హైమవతి భీమన్న సుమిత్ర పంపన అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని కళా నిలయం సంస్థ వ్యవస్థాపకులు ఏ.సురేందర్ పుష్పలత ల ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్.వట్టికోట యాద గిరి ఆచార్య శిష్యులు కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు.



కాప్రా, మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ పలు కాలనీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులు పూర్తీ చేయాలని కోరుతూ పలు అంశాలపై జల మండలి సర్కిల్ డీజీఎం సతీష్ తో శుక్రవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని సతీష్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## టిఎన్‌జిఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఏకగ్రీవంగా ఎన్నిక





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓస్.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి శుక్రవారం నాంపల్లి గాంధీ భవన్ ప్రక్కనగల టి.ఎన్.జి.ఓస్.కేంద్ర యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్ష,కార్యదర్శుల,కేంద్ర కార్యవర్గ సభ్యులతోకల్సి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత టి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రత్యేకంగా రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)ని ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతాలు ,రాష్ట్ర కార్యదర్శులుగా రాగి శ్రీనివాస్,జ్ఞానేశ్వర్ సింగ్,గూడ ప్రభాకర్, షఫీ అహ్మద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గీతా రాణిలు ఎన్నికయినట్లు, వారందరికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. అనంతరం కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ గత కొంత కాలంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉండడంవల్ల,నేడు ఆ ఖాళీని భర్తీ చేసి,మరి కొందరిని రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగా ఎన్నుకోవడం జరిగిందని, నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీతోకల్సి త్వరలో ఉద్యోగుల సమస్యల సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డినికల్సి,ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి,సమస్యలను పరిష్కరించుకునేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సి.పి.ఎస్. రద్దు,ఓ.పి.ఎస్. విధానాన్ని మళ్ళీ కొనసాగించాలని, ఉద్యోగులకు నెలకు రూ.500 చందాతో ఈ.హెచ్.ఎస్.సౌకర్యాన్ని కల్పించాలని,పెండింగ్ డి.ఏ.లు, పి.ఆర్.సి. కమిటీ ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోపలే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆయన కోరారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరుకల్సి తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారందరిని తాను పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనమీద ఎంతో నమ్మకం ఉంచుకుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవీకి ఎన్నుకున్నందుకు,వారి నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను కేంద్ర సంఘంతోకల్సి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే తన కర్తవ్యం అని ఆయన చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాలుగు,ఐదు తీర్మానాలను ఆమోదించడం జరిగిందని,ఉద్యోగుల బదిలీల్లో సీనియర్లకు సముచిత స్థానాన్ని కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర,జిల్లా యూనియన్ నేతలు, ఉద్యోగులుకల్సి ఎంతో ఆనందోత్సవంతో బాణా సంచాలుకాల్చి,ఆనందోత్సవంతో నృత్యాలు చేసి, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని నాంపల్లి గాంధీ భవన్ ప్రక్కనగల ఆదాబ్ హోటల్ నుంచి భారీ ఊరేగింపుతో నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఓపెన్ టాప్ జీప్‌లో కూర్చొబెట్టి, ఊరేగింపుగా బయలుదేరి, అసెంబ్లీ ఎదురుగానున్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని సందర్శించి, స్థూపంవద్ద ప్రత్యేకంగా ,పుష్పగుచ్ఛం ఉంచి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడినుంచి బాణా సంచాలు కాల్చి,డప్పు,బ్యాండ్‌తో ఊరేగింపుగా టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీని ఉద్యోగ సంఘాలవారు ప్రత్యేకంగా శాలువా,పగిడిలతో,పూల మాలతో ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు,ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌తో బేటి అయిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ విద్యాధర్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సర్కిల్ 14 జిహెచ్ఎంసి భవనంలో అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గన్ ఫౌండ్రీ డివిజన్లో అనేక అభివృఎద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం జరిగిందని తెలిపారు. కోడ్ ముగిసిన నేపథ్యంలో అభివృఎద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని అన్ని విభాగాల అధికారులను కోరారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షము నీరు నిలిచిపోవడం, వరద రావడం జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృఎష్టి పెట్టాలని కోరారు. ముఖ్యంగా నేతాజీ నగర్ ,ఆదర్శ నగర్, ప్రగతి మహా విద్యాలయ ప్రాంతాల్లో నీటి వరద ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. నాలాల్లో డీసిల్టింగ్ చేయడము, విపత్తు నివారణ సంబంధి ంచినటువంటి టీమ్లను అలర్ట్ చేయడము, రోడ్లపైన గుంతలను దాంబర్తో పూడ్చడం, స్కూల్స్ ఓపెన్ అయిన పరిస్థితిలో పేరెంట్స్ రోడ్ల పరిస్థితి తమ దృఎష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కనుక రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయా లని కోరారు. సానిటరీ విభాగం సంబంధించినటువంటి స్వీపింగ్ లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. సరైన శానిటరీ సిబ్బంది లేకపోవడం, ఎస్ఎఫ్ఐలు సస్పెండ్ అయినటువంటి ప్రాంతంలో కొత్తవారిని నియమిం చకపోవడం తో పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. కనుక వెంటనే స్వీపర్లను ఎస్ఎఫ్ఏలను తక్షణమే నియమించాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్లో అనేక కంప్లైంట్స్ వస్తున్న నేపథ్యంలో వాటిని సత్వరమే పరిష్కరిం చాలనీ తెలిపారు. పూల్ బాగ్ లో ఓపెన్ ల్యాండ్ కబ్జాకు గురికావడం జరుగుతు ందనీ, అక్కడ గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెలు వేస్తున్నందున వాటిని తొలగించాలినీ కోరారు. వర్షాకాలం సందర్భంగా అనేక ప్రాంతాల్లో దోమలతో రకరకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా సమయానికి మందులను, దోమల పొగను చికారి చేయించాలని కోరారు. మొక్కలు నాటాల్సిన ప్రాంతాలను గుర్తించి నాటాలనీ అధికారులకు తెలిపారు. యుసిడి డిపార్ట్మెంట్ వారు శిథిలావస్థలో ఉన్న కమిటీహార్లను గుర్తించి వాటిని ప్రైవేటు వారి ఆధీనంలో లేకుండ చేసి వాటిని అభివృఎద్ధి చేయాలని తెలిపారు. ఈ సమస్యలను విన్న జిహెచ్ఎంసి అధికారులు సరైన బడ్జెట్ లేకపోవడంతో సమస్యలను పరిష్కరించలేక పోతు న్నామని అన్నట్లు తెలిపారు. నిధులపై రాబోయే కౌన్సిల్ సమావేశంలో తప్పక మాట్లాడి ప్రభుత్వాన్ని ఎండగడతామని కార్పోరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి ఈ లక్ష్మీనారాయణ, ఏ వేణుగోపాల్ ,భూమా, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృఎపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఏం. బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో అప్రిలియా బైక్ షోరూం ప్రారంభోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పియాజియో మార్క్యూ 2- వీలర్ బ్రాండ్ అప్రిలియా, వెప్పా, మోటో గుజ్జీలను రిటైల్ చేయడానికి మోటోప్లెక్స్ షోరూమ్ (ప్రీమియర్ ఆటోమొబైల్స్)ను హైదరాబాద్ కూకట్ పల్లిలో షో రూమ్ లో పియాజియో ఇండియా ఆవిష్కరించారు.కొత్త మోటోప్లెక్సీ షోరూమ్ 2-వీలర్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రముపంశీ, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్- 2- వీటర్ మార్కెటింగ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అపూర్వ సైగల్ సమక్షంలో ఆవిష్కరించారు. ప్రీమియం ఫాగిపిస్ స్టోర్ పియాజియో గ్రూప్ మార్క్యూ 2 వీలర్ ఉత్పత్తులను అందిస్తుంది అని చెప్పారు. ఆపై లియా స్కూటర్, స్పోర్టీ బైక్ పోర్ట్ ఫోలియా, మోటో గుజ్జి ఎంపిక చేసిన సి బి యులను పూర్తిగా నిర్మంచబడిన యూనిట్లు అలాగే కొనుగోలుదారులకు స్టైలిష్ విలాసవంతమైన వప్పా స్కూటర్లను అందిస్తుంది అని తెలిపారు. ఈ ప్రీమియమ్ షోరూమ్ ఆప్రిలియా పోర్ట్ పోలియో పూర్తి శ్రేణిని, ఎంపిక చేసిన మోలో గుజ్జి పోర్ట్ పోలియోను. వీటితోపాటుగా స్టైలిష్ వస్పా స్కూటర్లను అందిస్తుంది అని అన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన అనుభవం ద్వారా ప్రేక్షకులకు లీనమయ్యే బ్రాండ్ అనుభవాన్ని ఇది అందజేస్తుంది అని చెప్పారు. కార్యక్రమంలో అప్రిలియా, వెస్పా, మోటో గుజ్జి ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించడంతోపాటు నగరానికి చెందిన ఆప్రిలియా 5457 గర్వించదగిన యజమానులకు సరికొత్తగా వాటిని అందజేయడం జరిగింది అని అన్నారు. భారతదేశంలోని కస్టమర్లకు పియాజియో ఇండియా 2- వీలరీసిల్స్ మరియు విక్రయానంతర అనుభవాన్ని పెంపొందించడంలో ఈ చర్య కీలకమైన దశను సూచిస్తుంది అని చెప్పారు. అప్రిలియా 4 ప్యాక్టరీ ఇది కేవలం మోటార్ సైకిల్ కాదు ఇది ఒక బ్లాక్-ఫోకస్డ్ మెషిన్, అత్యుత్తమ వేగం కోసం సూక్ష్మంగా రూపొందించబడింది అని అన్నారు.

# హైదరాబాద్‌లోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ఫైనల్స్ జరగనున్నాయి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ సహకారంతో, జూన్ 14వ తేదీన హైదరాబాద్లోని సౌత్ జోన్తో ప్రారంభమయ్యే కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ప్రారంభ దశతో ప్రారంభమైంది. ఈ అత్యాధునిక ఓపెన్ బాస్కెట్బాల్ టోర్నమెంట్, భారతదేశంలోని యూనివర్సిటీ/కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది, యువ ప్రతిభను పెంపొందించడం మరియు ఔత్సాహిక బాస్కెట్బాల్ క్రీడాకారులు వృఎత్తిపరమైన దశకు వెళ్లేందుకు నిర్మాణాత్మక మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. యూనివర్సిటీ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు ఉన్నత స్థాయిలో పోటీ పడేందుకు వేదికను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ భారతదేశంలో అట్టడుగు స్థాయిలో బాస్కెట్బాల్ను ప్రోత్సహించే మా మిషన్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అథ్లెట్లందరికీ ఆతిథ్యం ఇవ్వడం మాకు సంతోషంగా ఉంది. విభిన్న ప్రతిభ కలిగిన సౌత్ జోన్, వృఎత్తిపరమైన కీర్తిని లక్ష్యంగా చేసుకుంటుంది - ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ యొక్క సి. ఈ .వో సన్నీ భండార్కర్ అన్నారు. దేశవ్యాప్తంగా 180 బాలుర జట్లు మరియు 60 బాలికల జట్లు నమోదు చేసుకోవడంతో కాలేజియేట్ స్లామ్ షోడౌన్కు అద్భుతమైన స్పందన వచ్చింది. భారతదేశ యువతలో బాస్కెట్బాల్ పట్ల పెరుగుతున్న ఆసక్తి మరియు ఉత్సాహాన్ని ఇది నిజంగా నిర్వచిస్తుంది. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ నాలుగు జోన్లుగా విభజించబడింది: నార్త్, సౌత్, ఈస్ట్ మరియు వెస్ట్, పోటీలు పురుష మరియు స్త్రీ విభాగాల్లో నిర్వహించబడతాయి. ఒక జోన్లో ఓపెన్ టీమ్లను ఏర్పాటు చేయవచ్చు, బహుళ విశ్వవిద్యాలయాల ఆటగాళ్లు ఏకం కావడానికి మరియు కలిసి పోటీ చేయడానికి వీలు కల్పిస్తుంది. జోనల్ ఛాంపియన్షిప్ల జాతీయ ఛాంపియన్షిప్లో ముగుస్తాయి, ఇక్కడ ప్రతి జోన్ నుండి విజేతలు అంతిమ టైటిల్ కోసం పోరాడుతారు. హైదరాబాద్లోని డ్రీమ్ బాస్కెట్బాల్ అకాడమీలో సౌత్ జోన్ లెగ్ నిన్న ప్రారంభమైంది, ఇందులో 32 పురుషుల జట్లు మరియు 16 మహిళల జట్లు పాల్గొన్నాయి.

# ఏఐ వాహనం కోసం ఫ్యూచరిస్టిక్ టైర్ల ఆవిష్కరణ కు ' కల్కి 2898 ఏడి' తో భాగస్వామ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, ప్రభాస్ నటించిన ' కల్కి 2898 ఏడి' సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం ' బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృఎద్ధి చేయడానికి మరి ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు (సిఈఎటీ) స్పెషాలిటీ ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సియట్ యొక్క అత్యాధునిక సాంకేతికతను వెల్లడిస్తుంది. మొబిలిటీ యొక్క భవిష్యత్తును ముందుకు నడపడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ' కల్కి 2898 ఏడి'. ఈ చిత్రంలో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్ మరియు కమల్ హాసన్ సహా ఆకట్టుకునే తారాగణం ఉంది. ఈ చిత్రంలో ఏఐ సాంకేతికత తో నడిచే కారు, బుజ్జి. భవిష్యత్ తరవు డిజైన్ , ఆవిష్కరణలను సూచిస్తుంది. ఈ వాహనం వలె అధునాతనమైన టైర్లు దీనికి అవసరం.(సిఈఏటి) స్పెషాలిటీ ' బ్లాక్ పాంథర్' చిత్రం కోసం వాహనాల ను రూపొందించిన హాలీవుడ్కు చెందిన హైసు వాంగ్ రూపొందించిన 'బుజ్జి' ఆటోమోటివ్ డిజైన్ సాంకేతికత యొక్క భవిష్యత్తు కు ప్రతీకగా నిలుస్తుంది. వాంగ్ డిజైన్కు జీవం పోసే కదులుతున్న కారును చిత్ర నిర్మాతలు కోరుకున్నారు. స్పెషాలిటీ ఈ సవాలును అధిగమించింది. ఈ అద్భుతమైన వాహనాన్ని సమగ్రం చేస్తూ ,అత్యాధునిక టైర్లను రూపొందించింది.చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమిత్ తోలానీ మాట్లాడుతూ కల్కి 2898 ఏడి కోసం బుజ్జితో భాగస్వామ్యం చేసుకోవటం మాకు ఒక అద్భుతమైన అవకాశం అందించింది. ఇది మా సరిహద్దులను అధిగమించడానికి ,కొత్త సాంకేతికతలు , వస్తువులను అన్వేషించడానికి వీలు కల్పించింది. ద్యుతిమాన్ ఛటర్జీ తో పాటుగా అతని ఆర్ అండ్ డి బృఎందం ఈ విజన్కు జీవం పోసింది, వారి సృఎజనాత్మకత ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. టైర్ల ఆవిష్కరణ లో భవిష్యత్ కోసం వేదికను ఈ ప్రాజెక్ట్ అందిస్తుంది. మా బృఎందం మా టైర్లు నిజంగా ఉత్సాహవంతులు కోసం రూపొందించబడ్డాయని అన్నారు. స్పెషాలిటీ లో ఆర్ అండ్ డి హెడ్, ద్యుతిమాన్ ఛటర్జీ మాట్లాడుతూబుజ్జి కోసం టైర్లను సృఎష్టించడం ఒక స్ఫూర్తిదాయకమైనప్పటికీ కష్టం తో కూడిన పని. కొత్త




సాంకేతికతలు మెటీరియల్ లను పరీక్షించడానికి ఇది మాకు ఒక ప్రత్యేకమైన వేదికను అందించింది. అత్యుత్తమ ఓటిఆర్ టైర్ లను అభివృఎద్ధి చేయడంలో స్పెషాలిటీ ఇప్పటికే ప్రసిద్ధి చెందింది.ఈ ప్రాజెక్ట్ మా ప్రమాణాలను మరింత మెరుగుపర్చడానికి తోడ్పడిందని అన్నారు. సృఎజనాత్మకత మరియు ఖచ్చితమైన ఇంజనీరింగ్ను కలిగిన ఒక మనోహరమైన ప్రయాణం, బుజ్జి టైర్ల అభివృఎద్ధి. ఈ ప్రక్రియ మేధోమథన కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సమయంలో డిజైనర్లు, ఇంజనీర్లు, మెటీరియల్ శాస్త్రవేత్తలు పలు డిజైన్ లను చేయడానికి సహకరించారు.బుజ్జి యొక్క భవిష్యత్తు రూపాన్ని సామర్థ్యాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ బృఎందం మెటీరియల్స్, టెక్నాలజీలు సౌందర్యం గురించి విస్తృఎతమైన చర్చలు జరిపింది. ఈ సెషన్లు వారి ఆలోచనలకు జీవం పోసాయి. ఈ ప్రాజెక్ట్ లో ప్రధాన ఆకర్షణగా ఇంజనీరింగ్ నైపుణ్యం నిలుస్తుంది. టైర్లు అధిక వెడల్పు ప్రత్యేక యాస్పెక్ట్ రేషియో 30ని కలిగి ఉంటాయి, ఇది అత్యుత్తమ పనితీరు టార్క్ను నిర్ధారిస్తుంది. అదనంగా, టైర్లు 4 టన్నుల వరకు ఆకట్టుకునే లోడ్-బేరింగ్ కెపాసిటీని కలిగి ఉంటాయి. ఇవి అత్యంత మన్నికైనవి. బుజ్జి యొక్క బలమైన నిర్మాణాన్ని సమర్థించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సెట్ సహకారం టైర్ టెక్నాలజీలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పింది, ఆవిష్కరణ శ్రేష్ఠత పట్ల కంపెనీ నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఆఫ్-ది-రోడ్ టైర్లకు పేరుగాంచిన స్పెషాలిటీ దాని పరిశ్రమ నైపుణ్యం నిరూపితమైన ట్రాక్ రికార్డ్ కారణంగా ఈ ఫ్యూచరిస్టిక్ టైర్లను అందించడానికి మొదటి ఎంపికగా నిలిచింది. ఆవిష్కరణల వారసత్వం ముందస్తు ఆలోచనా విధానంతో, తదుపరి ఆటోమోటివ్ ఎక్సలెన్స్ యుగంకు నాయకత్వం వహించటానికి సెట్ సిద్ధంగా ఉంది. బుజ్జి కల్కి 2898 ఏడి తో ప్రయాణం ఈ మార్గాన్ని ప్రకాశవంతం చేసింది.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జింకానా మహిళ పవర్ లిఫ్టర్‌లకు పతకాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జింఖానా కు చెందిన మహిళా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు 7 నుండి 10 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోచ్ హేమలత ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్, మహిళా క్రీడాకారుల పతకాలను సాధించారు. తేజస్వి, అనుష్క, షణ్ముఖ, బంగారు పతకాలు, భవిష్య వెండి పతకాలను సాధించారు.



# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సుగంధిని



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జలమండలి జనరల్ మేనేజర్ ఏజే సుగంధిని.. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆమెకు అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జి. నిర్మల ధ్రువపత్రం అందజేశారు. సభ్యులంతా.. ఆమెను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వచ్చే మూడేళ్ల కాలానికి ఆమె ఈ పదవిలో కొనసాగనున్నట్లు వెల్లడించారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు జిహెచ్‌ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో క్రాంతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న రూ.21 లక్షల జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో మరియు కాలనీ వాసులతో కలిసి శుక్రవారం పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని నాణ్యతతో కూడిన రోడ్లు, డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృఎద్ధి చేసుకోగలిగాం అని అలాగే కాంట్రాక్టర్ కి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నాణ్యత పరిమాణాలలో ఏమాత్రం తగ్గకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఆనంద్, కాలనీవాసులు నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, జనార్ధన్, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకట్ రమణ, జంగయ్య, సత్యనారాయణ, కృఎష్ణ రెడ్డి, యాదగిరి, సాయి కిరణ్, చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల లక్ష్మి విహార్‌లో మహిళా దారుణ హత్య గొంతుకోసి హత్య చేసిన ఆటోడ్రైవర్

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన ఘటన సంచలనం సృఎష్టించింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మి విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. కాగా లక్ష్మి స్థానిక అపర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. .శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ ఆటో నడువుతూనే ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఇటీవల విజయలక్ష్మి తమ్ముడు తీసుకున్న అప్పు విషయంలో గొడవ జరిగినట్లు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం. అయితే శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ విజయలక్ష్మి ఇంటికి వెళ్ళి కత్తి తీసుకొని గొంతు కోయగా అక్కడికక్కడే మృఎతి చెందింది. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న క్లూస్ టీం, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కేంద్ర మంత్రిగా ఢిల్లీ లో బాధ్యతలు చేపట్టిన జి.కిషన్ రెడ్డి ని ఢిల్లీ లొ కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిధి కొలన్ సత్యనారాయణ, ఇతర బీకేపీ నాయకులు తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# ఇకనుండి 24 గంటలు ఫిర్యాదుల పరిష్కారానికి జలమండలి సిద్ధం

● జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి వెల్లడి ● ఫిర్యాదుల పరిష్కారానికి సిబ్బంది మూడు షిఫ్ట్ లో పనిచేస్తారు

● మినీ ఎయిర్ టేక్ మిషన్ వెహికల్స్, జెట్టింగ్ మిషన్లు ఇకనుంచి రాత్ర వేళల్లో కూడా పనిచేస్తాయి

● ఫిర్యాదులకు సంప్రదించాల్సిన నెంబరు 155315



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):వర్షాకాలంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ముందస్తు చర్యలు కూడా చేపట్టామన్నారు. వచ్చే సోమవారం నుంచి జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ జీఎం కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తామన్నారు. రేపట్నుంచి డయల్ యువర్ ఎండీ కార్యక్రమాన్ని కూడా పునః ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి 15 రోజులకోసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లోనూ వినియోగదారులు.. తాగునీరు, మురుగు నీటి నిర్వహణ, బిల్లింగ్, రెవెన్యూ, ఇతర సమస్యల ఫిర్యాదులపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. త్వరలోనే మీట్ యువర్ ఎండీ కూడా నిర్వహిస్తామని.. దీని ద్వారా వినియోగదారులు నేరుగా తనను కలిసి సమస్యలు చెప్పవచ్చన్నారు. వర్షాకాలంలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు, పర్యవేక్షించేందుకు జలమండలి కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలూ పనిచేస్తోందన్నారు. దీని కోసం 3 షిఫ్టుల్లో సిబ్బంది పని చేస్తారని వివరించారు. పరిస్థితులను పర్యవేక్షించడానికి జీహెచ్ఎంసీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో జలమండలి తరవు నుంచి సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారన్నారు. అంతే కాకుండా.. జీహెచ్ఎంసీ, పోలీసు శాఖతో పనులు సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేకంగా ముగ్గురు అధికారుల్ని నియమించినట్లు తెలిపారు. రహదారులపై ఉన్న మ్యాన్ హోళ్లు, డీప్ మ్యాన్ హోళ్లను సులభంగా గుర్తించే విధంగా.. వాటికి ఎరువు రంగు వేశామని తెలిపారు. అంతే కాకుండా.. డీప్ మ్యాన్ హోల్ ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జలమండలి అన్ని ఓ అండ్ ఎం డివిజన్లకు.. ప్రస్తుతం ఉన్నవి కాకుండా.. అదనవు మినీ ఎయిర్ టెక్ మిషన్, జెట్టింగ్ మిషన్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఇవి సాధారణ సమయాల్లో కాకుండా.. అదనవు, రాత్ర వేళల్లోనూ పని చేస్తాయన్నారు. మేనేజర్ మొదలు కొని జనరల్ మేనేజర్ వరకు అధికారులు.. వాటర్ లాగింగ్ పాయింట్లను రోజూ సందర్శిస్తారని చెప్పారు. కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతోపాటు.. వాటిని యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. వర్షాకాలం కోసం జలమండలి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ) బృందాల్ని రంగంలోకి దింపింది. ఈ బృందాలు.. 3 షిఫ్టులు, 24 గంటలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయి. జీహెచ్ఎంసీ కోర్ సిటీతో పాటు శివార్లలోనూ బృందాలు పర్యటిస్తాయి.

# రక్తదాన శిబిరం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ రక్తదాతల దినోత్సవందినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వెంకటి జిల్లా వైద్యాధికారి 26వ సారి రక్తదానం చేసిసారు డాక్టర్ అనురాధ జిల్లా అదనవు వైద్యాధికారిని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినారు. డాక్టర్ జే వెంకటి జిల్లా వైద్యాధికారి, రక్తదాతలును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్స్ లను ఘనంగా సన్మానించారు ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాలకు తమ అమూల్య సేవలు అందిస్తున్న ఐపిఎం సిబ్బందిని అభినందించారు

## ప్రపంచ రక్తదాన దినోత్సవంను పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి-డా.జె.వెంకటి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా ఆయన రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదాతల పేర్లను నమోదు చేసుకుని తరచుగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్తనిధిని ఏర్పాటు చేసుకుని అవసరమైన వారికి రక్తాన్ని సకాలంలో అందించి, ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. ఈ శిబిరంలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. కార్యాలయ అధికార,సిబ్బంది,జిల్లా లెప్రసీ విభాగం వైద్యులు, సిబ్బంది, మలేరియా సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది,ఇతరులు మొత్తం 51 మంది పాల్గొని స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మలేరియా అడిషనల్ డైరెక్టర్ డా. అమర్‌సింగ్ రక్తదాన శిబిరాన్ని సందర్శించి,రక్తదానంచేసిన వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించి,రక్తదానం చేయడానికి ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా నారాయణగూడలోని వైద్యులు,సిబ్బంది రక్తాన్న సేకరించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. అనురాధ, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ కుమార్, ఉప మాస్ మీడియా అధికారి జి. వేంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మోహనం



డాక్టర్.వట్టికోట యాదగిరి ఆచార్య శిష్యులు త్యాగరాయ గానసభ లో ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రామ్ అలరించింది. సమ్మోహనంగా సాగింది. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## విజయనగర్‌కాలనీలో టి.డి.పి. కూటమి ప్రమాణ స్వీకారం వేడుకలు నిర్వహించిన సి.ఆర్.స్వరూపారాణి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాలుగవ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారం,టి.డి.పి.కూటమి మంత్రులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విజయనగర్‌కాలనీలో టి.డి.పి. గ్రేటర్ మహిళా సీనియర్ నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పెద్ద ఏత్తున రోడ్డుమీద టపాసులు కాల్చి, అందరికి మిఠాయిలు తినిపించారు. అనంత ˊరం స్వరూపారాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఐదేళ్ళపాటు పరిపాలించిన సైకో జగన్ పాలనకు అంతం చేసి,యావత్తు దేశంలోనే సరికొత్త చరిత్రను సృష్టించారని ఆమె చెప్పారు. 175సీట్లలో టి.డి.పి. కూటమి ఏకంగా 164 సీట్లను కైవసం చేసుకుని,సైకో జగన్‌కు ప్రతిపక్ష హోదాకూడ దక్కకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సరికొత్త తీర్పును ఇచ్చి,జగన్‌కు చుక్కలు చూపించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సైకో జగన్ పాలనపట్ల ఎంతో విసిగిపోయి,నియంత పాలనను అంతం చేసేందుకు రాష్ట్ర ప్రజలందరు ఏకమై జగన్ పాలనను ఓటు అనే సిరాతో అంతం చే సి,రాజకీయ రంగంలో సరికొత్త రికార్డును సృష్టించారని ఆమె చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు ఏకమై వైసిపి పార్టీకి గుణపాఠం నేర్పిన ఘనత రాష్ట్ర ప్రజలందరిదని ఆమె తెలిపారు.

## హకీంపేట్‌లోని ప్రభుత్వ ఉర్దు మీడియం స్కూల్ విద్యార్థినులకు యూనిఫామ్-నోట్ బుక్స్‌ను అందజేసి కార్వాన్ ఎమ్మెల్యే



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం హకీంపేట్‌లోని చౌరాహ జీస్సీ ఉర్దు,ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా స్కూల్ యూనిఫామ్,నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హారూన్ ఫర్హాన్,మహ్మద్ నసీరుద్దీన్‌తోపాటు పాఠశాల హెచ్.ఎం.,టీచర్లు, మజ్లీస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ. ఎమ్. ఈ సెయిలింగ్ రెగట్టా కార్ప్స్ ముగింపోత్సవం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : కార్ప్స్ ఆఫ్ ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ రెగట్టా ఒక అద్భుతమైన పోటీ, ఈ పోటీల ముగింపుకు గుర్తుగా బహుమతి ప్రధానోత్సవ్ తో శుక్రవారం ముగిసాయ్.. మేజర్ జనరల్ అజయ్ శర్మ, డిప్యూటీ కమాండెంట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎమ్. సి. ఈ. ఎమ్ ఈ.,వైస్ కమోడోర్ ఈ. ఎమ్. ఈ సెయిలింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేజర్ క్లాస్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (ఎల్. సి. ఏ ) గౌరవనీయులసమక్షంలో బహుమతి పంపిణీ కార్యక్రమం జరిగింది. అతను రెగట్టా అంతటా ప్రదర్శించబడిన క్రీడాస్ఫూర్తి, అంకిత భావాన్ని హైలైట్ చేస్తూ, పాల్గొనే వారందరి కృషి, నైపుణ్యాలను మెచ్చుకున్నాడు. సెయిలింగ్ను ఒక క్రీడగా ప్రోత్సహించడంలో, నావికుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించడంలో ఇటువంటి సంఘటనల ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.భారత సైన్యంలోని వివిధ విభాగాల నుండి నావికుల భాగస్వామ్యాన్ని రెగట్టా చూసింది, అసాధారణమైన ప్రతిభను మరియు పోటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. ఈ ఈవెంట్ అనుభవజ్ఞులైన నావికులకు పోటీ చేయడానికి వేదికను అందించడమే కాకుండా కొత్తవారిని వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ప్రోత్సహించింది. అదనంగా, ఈ రెగట్టాలో పాల్గొనేవారు రాబోయే వై ఏ. ఐ హైదరాబాద్ సెయిలింగ్ వీక్, ప్రతిష్టాత్మక జాతీయ ఈవెంట్లో పాల్గొంటారు. ఆర్మీ జట్టుకు భారత జట్టుకు ఎంపిక చేయడానికి ఈ ఈవెంట్లో ప్రదర్శన చాలా కీలకం. ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ అటువంటి ఈవెంట్లను నిర్వహించడానికి, మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది, భారతదేశంలో సెయిలింగ్ యొక్క పెరుగుదల ప్రజాదరణకు దోహదం చేస్తుంది. రెగెట్టాను అద్భుతంగా విజయవంతం చేసినందుకు పాల్గొనేవారు, నిర్వాహకులు మద్దతుదారులందరికీ అసోసియేషన్ కృఎతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

## పెద్దపల్లి ఏం.పి.గడ్డం వంశీకృష్ణను సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విశాఖ ఇండస్ట్రీస్ ఎం.డి. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంపట్ల లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, విశాఖ ఇండస్ట్రీస్ నిర్దేశకులు జె.పి. రావులు ప్రత్యేకంగా వంశీ కృష్ణనుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఆల్వాల్ సర్కిల్ పరిధిలో అసంపూర్ణంగా ఉన్న పనులను సత్వరం పూర్తి చెయ్యండి

## అన్ని కాలనీల వాసులతో కలసి డి.సి. కి వినతి పత్రమందించిన ఎమ్ఎల్ ఏ, కార్పొరేటర్లు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ లోని మూడు డివిజన్లు 133, మచ్చబోల్లారం,134, ఆల్వాల్,135, వెంకటాపురం లలోని పలు కాలనీల్లో పనులు అసంపూర్ణంగా మిగిలిపోయాయని వాటిని సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని మాల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆల్వాల్ ఉప కమిషనర్ మల్లా రెడ్డి ని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఉప కమిషనర్ మల్లా రెడ్డి తో జి. హెచ్. ఎమ్. సి. కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్లు చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్, కాలనీల ప్రతిధులతో కలసి సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఏ., మర్రి రాజా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూడు డివిజన్లలో అనేక పనులు అసంపూర్ణంగా మిగిలిపోవడం తో సమస్యలు సమస్యలుగానే ఉండిపోయాయని అన్నారు. వాట న్నింటిని సత్వరమే పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలాన్నారు. కాలనీ వాసులు ఆయా కాలనీల్లో అసంపూర్ణంగా ఉన్న పనులు, వర్షవు నీరు నిలువ వుండే ప్రాంతాలు, సి. సి రోడ్లు, కుంటలు, పారిశుద్యం, మురుగునిటీ ప్రవాహనికి బాక్స్ డ్రైన్స్ వంటి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్. ఎల్. ఏ.,, కార్పొరేటర్ల చేతులమీదుగా డి . సి. కి అందజేశారు.

# నాయకుల అండతో మేడిబావిలో అక్రమ నిర్మాణం..

## ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే మేడిబావిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని గురువారం ఒక నిర్మాణంపై కథనం వచ్చింది. ఆ నిర్మాణంపై చాలా సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదులు అందినా ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని స్థానికులు చెప్పడం విశేషం. ఈ నిర్మాణం వెనకాల స్థానిక బి.ఆర్.ఎస్. నాయకుడు ఉన్నారని అందుకే అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

## ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్

హైదరాబాద్,మేజర్ న్యూస్: విద్యాశాఖ నిబంధనలను భేఖాతరు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ )హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ చైతన్య స్కూల్ ధర్నా నిర్వహించారు. జీ వో నెం.1ను ఉల్లంగిస్తూ,పాఠశాలపేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను,యూనిఫామ్, స్టేషనరీ ను పాఠశాలలో విక్రయిస్తున్న యూసుఫ్ గూడ శ్రీ చైతన్య స్కూల్ సంబంధించిన రెండు బ్రాంచ్ లపై చర్యలు తీసుకోవాలని, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ క్రమంలో శ్రీ చైతన్య స్కూల్ వుస్తకాలు,యూనిఫామ్ లు విక్రయిస్తున్న రెండు బ్రాంచ్ గదులను హైదరాబాద్ జిల్లా డివ్యూటీ విద్యాశాకాధికారి శామ్యూల్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా రాథోడ్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి ఆర్. బాలకృాఎష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, విద్యాశాఖ నియమ నిబంధనలను పొందుపరిచిం దని, ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ జిల్లా విద్యాశాకాధికారి ప్రొసీడింగ్స్ జారీ చేసినబాహాటం గా విక్రయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు ,స్కూల్ యూనిఫామ్, టై, బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు




చేయరాదని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేపట్టాలని, నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్,విజయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి

## రాగిరి సాయిరాం గౌడ్ శుభాకాంక్షలు



చందానగర్,మేజర్ న్యూస్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఎంపీ, బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ ని శేరిలింగంపల్లికి చెందిన బీజేవైఎం జాతీయ నాయకుడు రాగిరి సాయిరాం గౌడ్ శుక్రవారం మర్యాదవూర్వకంగా కలిసారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని అధికార నివాసంలో బండి సంజయ్ ని కలిసిన రాగిరి సాయిరాం గౌడ్ వారిని ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం కృాఎషి చేసిన సంజయ్ కి సముచిత స్థానం కల్పించినందుకు ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాలకి రాగిరి సాయిరాం గౌడ్ ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు.

# హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం ప్రైమరీ స్కూల్‌ను హైస్కూల్‌గా జీ.ఓ.జారీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ బీ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ని వారి యొక్క కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎనిమిదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతిలోకి దాదాపు 88 విద్యార్థులు ఉండడం జరుగుతుంది.వచ్చే సంవత్సరం పదవ తరగతి ప్రారంభం కానుంది.గతంలో ఇట్టి స్కూల్ మీద మరో అదనపు అంతస్థు నిర్మాణం కోసం విద్యాశాఖ నుంచి 44 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది అని గుర్తు చేశారు.కావున వచ్చే పదవ తరగతి విద్యార్థుల కోసం మరొక అదనపు అంతస్థుల నిర్మాణం చేపడితే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గుర్తు చేశారు.అలాగే స్కూల్ నందు టీచర్స్ నియామకం చెపట్టాలని కోరారు.అలాగే ఇట్టి ప్రైమరీస్కూల్ హైస్కూల్ గా రూపాంతరం చెందడానికి మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ ఇతర నాయకులు ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు.దానిలో భాగంగా విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఇట్టి ప్రైమరీ స్కూల్ ను హైస్కూల్ గా చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపారు.అలాగే అదనపు ఉపాధ్యాయులను కూడా నియామకం చేస్తామని తెలిపారు.అలాగే అట్టి స్కూల్ నందు అన్ని రకాలుగా వసతులు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ సీనియర్ నాయకులు రామావత్ శ్రీనివాస్ నాయక్,ఆనంతుల రాజిరెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో

## నిధుల గోల్ మాల్‌పై విచారణ చేయండి

### దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఆలయ ఫోర్‌మెన్ కమిటీ ఫిర్యాదు



చార్మినార్, మేజర్ న్యూస్: లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో నిధుల గోల్ మాల్ పై విచారణ చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఆ ఆలయ ఫోర్ మెన్ కమిటీ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కలిసి లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాంకాళి ఆలయ కమిటీ ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్ శివ కుమార్ యాదవ్, ఏ బద్రీనాథ్ గౌడ్, పోసాని సురేందర్, పి సుధాకర్ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్, పి సదానంద్ మాణిక్ ప్రభు, రంగ శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఓ వినతి పత్రం అందజేశారు. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో జరుగుతున్న నిధుల గందరగోళంపై, ఆలయ ఆదాయంతో ప్రైవేటు వ్యక్తుల పేరుపై ఆస్తుల కొనుగోలు, 2021-22 2023-24 కాలవ్యవధిలో పనిచేసిన చైర్మన్లు దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చిన ఆదాయ వివరాలు తెలియజేయకపోవడంపై వాటికి చెందిన పూర్తి వివరాలను కమిషనర్ దృాఎష్టికి ఫోర్ మెన్ కమిటీ చైర్ పర్సన్స్ తీసుకెళ్లారు. ఆలయం వద్ద అనాదిగా వస్తున్న ఆచారాలను సక్రమంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. స్పెషల్ ఆఫీసర్ను నియమించి ఆషాడ మాసంలో జరిగే బోనాల జాతరను స్పెషల్ ఆఫీసర్ఆఫీసర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరిపించాలని కోరారు.

## లక్ష్మినర్సింహస్వామి కాలనీలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని తహసీల్దార్, కమిషనర్, మేయర్, ఉపమేయర్‌లకు వినతి

జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని లక్ష్మినర్సింహస్వామి కాలనీలో ఒక ప్రైవేట్ కంపెనికి చెందిన సెల్ టవర్ నిర్మాణాన్ని కాలనీ వాసులు అడ్డుకున్నారు. శుక్రవారం నూతనంగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ కాలని వాసులు కాపర తాహసిల్దార్ సుచరిత, కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి, మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కాలని అధ్యక్షులు కెకె చారి మాట్లాడుతూ...28వ డివిజన్లోని శ్రీలక్ష్మినర్సింహస్వామి కాలనీలో 2 ఏండ్ల క్రితం నిర్మిస్తున్న సెల్ టవర్‌ను అడ్డుకుంటే టెప్టింగ్ కోసమని తాత్కాలికంగా ట్రాలిపై ఏర్పాటు చేస్తున్నామని టవర్ అధికారులు చెప్పారని ఆయన తెలపారు. తాత్కాలికమని చెప్పిన అధికారులు ఇప్పుడు టవర్ ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారన్నారు. 2 సంవత్సరాలనుంచి టవర్ వద్దన్నా వినడం లేదని ఆవేధనవ్యక్తం చేశారు. టవర్ ఏర్పాటుతో ఆరోగ్యాలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిర్మాణ పనులు నిలిపివేసి, ప్రభుత్వ భూమిని అద్దెకు



ఇచ్చిన యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మి నర్సింహస్వామి కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బస్తీ వాసులు తదితరులు ఉన్నారు.